



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్






www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :153 27 సోమవారం, ఏప్రిల్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## ఇక మా టైం మొదలైంది: కవిత

- తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత కొత్త పార్టీ
- 'మీ టైం అయిపోయింది, మా టైం మొదలైంది' అంటూ సంచలన ట్వీట్
- పార్టీ ఆవిర్భావ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు
- తండ్రి కేసీఆర్ పార్టీ పాత పేరుతోనే కొత్త రాజకీయ ప్రయాణం

(ప్రజా వీక్షణం)



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన ఆమె, ఆ తర్వాత చేసిన తొలి ట్వీట్ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'మీ టైం పూర్తయ్యింది.. మా టైం మొదలైంది" అంటూ ఎక్స్‌లో ఆమె పోస్టు పెట్టారు. శనివారం హైదరాబాద్‌లోని మునీరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాజకీయాల్లో తన పార్టీ ఒక కొత్త శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. - మిగతా 2 లో..

## తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్

# ప్రక్రియ ప్రారంభం

- సెన్సస్ 2027: తన వివరాలు స్వయంగా నమోదు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో మోదుకు అవకాశం
- తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే
- ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు

(ప్రజా వీక్షణం)



తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు. మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.పౌరులు ఎవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. - మిగతా 2 లో..

## రేపటి నుంచి పెంచలకోన బ్రహ్మోత్సవాలు...

### - సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

- పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం
- సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల
- ఈనెల 27 నుంచి మే 3 వరకు జరగనున్న ఉత్సవాలు
- ముఖ్యమంత్రికి స్వామివారి ప్రసాదాన్ని, ఆశీర్వచనం అందించిన అర్చకులు
- ఉత్సవాల ఏర్పాట్లపై ఆరా తీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

(ప్రజా వీక్షణం)

ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. - మిగతా 2 లో..



## ఈసారి ప్లీనరీ లేదు..

### ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలన్న కేటీఆర్

- బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగరేయాలని పిలుపు- సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం
- వేసవి తీవ్రత దృష్ట్యా ప్లీనరీకి బదులు కార్యవర్గ సమావేశం
- ఆహ్వానం ఉన్నవారు మాత్రమే రావాలని నేతలకు కేటీఆర్ సూచన- నియోజకవర్గాల్లోనే వేడుకలు జరపాలని కార్యకర్తలకు విజ్ఞప్తి

(ప్రజా వీక్షణం)




భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండాలు ఎగరేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పార్టీ నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయం తెలిపారు. - మిగతా 2 లో..

## టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి..

- సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచరులైనా వదలొద్దన్న చంద్రబాబు

(ప్రజా వీక్షణం)

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. - మిగతా 2 లో..



## ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత...

### క్లారిటీ ఇచ్చిన మంత్రి నాదెండ్ల

- రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- సరఫరా లోపాల వల్లే కొన్ని బంకులు మూతపడ్డాయని వెల్లడి
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పెట్రోల్ బంకుల మూసివేతపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు
- ఆయిల్ డిపోలను నిరంతరం తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశం

(ప్రజా వీక్షణం)



ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కొన్ని పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడం, ప్రజలు క్యూలలో నిలబడటం వంటి పరిణామాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేవలం సరఫరా లోపాల కారణంగానే కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయని, ఇంధన నిల్వలకు లోటు లేదని ఆయన తెలిపారు. కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సరఫరా వ్యవస్థకు ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. - మిగతా 2 లో..

## గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి...

- ఈ నెల 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు
- ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో నిర్మాణం
- 1 గిగావాట్ సామర్థ్యంతో రానున్న హైపర్ స్కేల్ సెంటర్
- భారీగా ఉపాధి అవకాశాలు.. టెక్ హబ్‌గా ఏపీ

(ప్రజా వీక్షణం)



ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. 1995- 2004 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చిన చంద్రబాబు, ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మరో భారీ టెక్ విప్లవానికి నాంది పలుకుతున్నారు. అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తుండటమే దీనికి నిదర్శనం. - మిగతా 2 లో..

## అమెరికాను ఇరాన్ కొట్టింది మామూలు దెబ్బ కాదు!


- ఇరాన్ దాడులతో అమెరికా సైనిక స్థావరాలకు తీవ్ర నష్టం
- మరమ్మతులకే బిలియన్ల డాలర్లు ఖర్చవుతుందని అంచనా
- నష్టం వివరాలు చెప్పడం లేదని పెంటగాన్‌పై రిపబ్లికన్ల ఆగ్రహం
- అమెరికా రక్షణ వ్యవస్థలను ఛేదించిన ఇరాన్ పాత ఫైటర్ జెట్
- సౌదీ అరేబియాలో అమెరికా నిఘా విమానం ధ్వంసం

(ప్రజా వీక్షణం)

అమెరికాతో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ జరిపిన దాడుల వల్ల మధ్యప్రా చ్యంలోని అమెరికా సైనిక స్థావరాలకు ఊహించిన దానికంటే చాలా ఎక్కువ నష్టం వాటిల్లినట్లు అమెరికా అధికారులే అంగీకరిస్తున్నారు.



- మిగతా 2 లో..



## కాల్పుల ఘటన..

- ఇరాన్‌తో చర్చలు రద్దు చేసిన ట్రంప్.. నన్ను ఏదీ ఆపలేదంటూ కీలక వ్యాఖ్యలు
- వాషింగ్టన్‌లో ట్రంప్ పాల్గొన్న విందులో కాల్పుల కలకలం
- ఈ ఘటన ఇరాన్‌పై యుద్ధం గెలవకుండా నన్ను ఆపలేదన్న ట్రంప్
- ఇరాన్‌తో శాంతి చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లాల్సిన దూతలను అడ్డుకున్న అధ్యక్షుడు
- ఇరాన్ నాయకత్వంలో గందరగోళం నెలకొందని వ్యాఖ్య
- అన్ని కార్డులు మా చేతిలోనే ఉన్నాయంటూ సోషల్ మీడియాలో పోస్ట్

2 లో

GENERAL NEWS
27 సోమవారం, ఏప్రిల్ 2026
2
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# అమెరికాను ఇరాన్ కొట్టింది మామూలు దెబ్బ కాదు!

మొదటిపేజీ తరువాయి

ఈ నష్టం విలువ బిలియన్ల డాలర్లలో ఉంటుందని, మరమ్మతులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఎన్‌బీసీ న్యూస్ తన కథనంలో వెల్లడించింది.ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ దళాలు ఏడు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో కమాండ్ సెంటర్లు, విమాన హ్యాంగర్లు, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థలు, రన్‌వేలు, రాడార్లతో పాటు కొన్ని విమానాలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికాకు చెందిన అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదించుకుని, ఇరాన్‌కు చెందిన పాతతరం ఎఫ్-5 ఫైటర్ జెట్ కూడా దాడి చేయగలగడం అమెరికా సైనిక వర్గాలను ఆశ్చర్యపరిచింది. సౌదీ అరేబియాలోని ఒక ఎయిర్ బేస్ పై దాడిలో అమెరికా నిఘా విమానం (అవాక్స్) ధ్వంసమైన చిత్రాలు కూడా వెలుగులోకి వచ్చాయి.అయితే, జరిగిన నష్టంపై పూర్తి వివరాలు వెల్లడించడానికి అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) నిరాకరిస్తోంది. ఈ వైఖరిపై రిపబ్లికన్ పార్టీ చట్టసభ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారాల తరబడి అడుగుతున్నా సమాచారం ఇవ్వడం లేదని, రికార్డు స్థాయి బడ్జెట్ కోరుతున్న సమయంలో పెంటగాన్ ఇలా వ్యవహరించడం సరికాదని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికే యుద్ధం కోసం ట్రంప్ ప్రభుత్వం కాంగ్రెస్‌ను 200 బిలియన్ డాలర్లు కోరింది. యుద్ధం మొదలైన మొదటి వారంలోనే అమెరికా 11 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు సమాచారం.

# ఈసారి ప్లీనరీ లేదు.. ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

గ్రామాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లో జెండా వందనం చేసి వేడుకలు జరపాలని అన్నారు.ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వాస్తవానికి ప్లీనరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఇటీవల జగిత్యాలలో భారీ సభ నిర్వహించడం, ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈసారికి కార్యవర్గ సమావేశానికే పరిమితం చేస్తున్నట్లు వివరించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ఆహ్వానాలు పంపినట్లు పార్టీ స్పష్టం చేసింది. ఆహ్వానం ఉన్నవారు మాత్రమే తెలంగాణ భవన్‌కు రావాలని, మిగతా నాయకులు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమం కోసం 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికతో 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది.

# తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 15-20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది.ఇది భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత... క్లారిటీ ఇచ్చిన మంత్రి నాదెండ్ల

మొదటిపేజీ తరువాయి

ఆయిల్ డిపోలతో పాటు ప్రైవేట్ కంపెనీల అవుట్‌లెట్లను కూడా జిల్లా అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. పెట్రోల్ బంకుల వద్ద శాంతిభద్రతల సమస్యలు రాకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ అంశంపై ఎంపీ పురందేశ్వరి కూడా స్పందిస్తూ, కొన్ని ఏజెన్సీలు కృత్రిమ కొరత వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆమె సూచించారు.కాగా, రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలపై సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రకటనలతో క్షేత్రస్థాయిలో పరిస్థితి త్వరలోనే చక్కబడుతుందని భావిస్తున్నారు.

# టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి.. సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచరులైనా వదలొద్దన్న చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లాలోని టోల్‌ప్లాజా సిబ్బందిపై కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరుల దాడిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, కల్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తన అనుచరులతో కలిసి తిరుమల దర్శనం ముగించుకుని తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారిపై ఉన్న గండబోయినపల్లె టోల్‌గేట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ సిబ్బంది ఎమ్మెల్యే వాహనాన్ని గుర్తించినప్పటికీ టోల్ ఫీజు చెల్లించాలని కోరడంతో వివాదం మొదలైంది.దీంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే అనుచరులు, గన్‌మన్ రెచ్చిపోయారు. "ఎమ్మెల్యే వాహనాన్నే ఆపుతారా?" అంటూ సిబ్బందిపై దాడికి దిగారు. గన్‌మన్ టోల్ బ్యారియర్‌ను ధ్వంసం చేయడంతో పాటు, టోల్‌ప్లాజా మేనేజర్ రవిపై, మహిళా ఉద్యోగిని శ్రీలతపై చేయి చేసుకున్నాడు. మహిళ జుట్టు పట్టుకుని కొట్టిన దృశ్యాలు సీసీటీవీలో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ ఘటన జరిగినంతసేపు ఎమ్మెల్యే సురేంద్రబాబు తన వాహనంలోనే ఉండటం గమనార్హం.

# కాల్పుల ఘటన..

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో కాల్పులు జరగడం, ఆ వెంటనే ఇరాన్‌తో కీలకమైన శాంతి చర్చలను ఆయన రద్దు చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్‌లో శనివారం జరిగిన వైట్‌హౌస్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందులో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన ఇరాన్‌పై యుద్ధంలో విజయం సాధించకుండా తనను ఏమాత్రం ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు.దాడి అనంతరం విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. ఇది ఇరాన్‌తో దాదాపు రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన ఘటన కాదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. 31 ఏళ్ల కోల్ థామస్ అలెన్ అనే వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు గుర్తించారని, నిందితుడు పలు ఆయుధాలతో భద్రతా పాయింట్ వైపు దూసుకొచ్చాడని ట్రంప్ వివరించారు. ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌పై కాల్పులు జరపగా, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ అతడిని కాపాడిందని తెలిపారు. ఈ ఘటనతో విందును రద్దు చేశారు.మరోవైపు ఇరాన్‌తో శాంతి చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లాల్సిన తన రాయబారుల పర్యటనను కూడా ట్రంప్ రద్దు చేశారు. ఇరాన్ చర్చల కోసం పంపిన ప్రతిపాదన తనను సంతృప్తిపరచలేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "పర్యటనను నేను రద్దు చేసిన పది నిమిషాలకే, ఇరాన్ నుంచి మెరుగైన ప్రతిపాదన వచ్చింది. ప్రయోజనం లేని విషయాల గురించి మాట్లాడటానికి 18 గంటలు విమాన ప్రయాణం చేయాల్సిన అవసరం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల తర్వాత ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ.. ఇరాన్ నాయకత్వంలో తీవ్రమైన గందరగోళం, అంతర్గత పోరు నడుస్తోందని పేర్కొన్నారు. "అక్కడ ఎవరి చేతిలో అధికారం ఉందో వారికే తెలియదు. అన్ని కార్డులు మా దగ్గరే ఉన్నాయి. వారి దగ్గర ఏమీ లేవు. మాట్లాడాలనుకుంటే వాళ్లే మాకు కాల్ చేయాలి" అని పోస్ట్ చేశారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేయడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ప్రస్తుతం కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ, తాజా పరిణామాలతో మళ్లీ ఉద్రిక్తతలు పెరిగాయి.

# గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి...

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 28వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదు, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖను మార్చబోయే ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్నాలజీ పటంలో విశాఖ నగరానికి శాశ్వత స్థానం లభించనుంది. ఫలితంగా, పోర్టు నగరంగా ప్రసిద్ధి చెందిన విశాఖ, ఇకపై "డేటా సిటీ"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

## దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ

గూగుల్ ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 1.25 లక్షల కోట్లు) భారీ పెట్టుబడి పెట్టనుంది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో (ఎఫ్‌డీఐ) ఒకటిగా నిలవనుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ డేటా సెంటర్, రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఊతమివ్వనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తుండటంతో, ఇలాంటి భారీ ప్రాజెక్టులు వేగంగా కార్యరూపం దాల్చుతున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న సబ్-సీ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నుంచి నేరుగా వివిధ దేశాలకు డేటా కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది డేటా సెంటర్ల ఏర్పాటుకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

## వేలాది ఉద్యోగాలు, సమగ్ర ఏఐ ఎకోసిస్టమ్

ఈ భారీ ప్రాజెక్టును తర్లువాడ, అడవివరం, రాంబిల్లి ప్రాంతాల్లో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా వంటి సంస్థలు కూడా భాగస్వాములుగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ-గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలన్న ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి.గూగుల్ డేటా సెంటర్ కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాదు. ఇది రాష్ట్ర యువతకు వేలాదిగా నాణ్యమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఆపరేషన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైంటిస్ట్, క్లౌడ్ ఆర్కిటెక్చర్ వంటి అధునాతన రంగాల్లో నిపుణులకు భారీగా డిమాండ్ ఏర్పడనుంది. దీంతోపాటు, పవర్ సిస్టమ్స్, కూలింగ్ టెక్నాలజీ, సర్వర్ తయారీ, నెట్‌వర్కింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది రాష్ట్రంలో ఒక సమగ్రమైన ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దారితీస్తుంది.

## అంతర్జాతీయ హంగులతో అభివృద్ధి

గూగుల్ ఏఐ క్లౌడ్ సేవలతో విశాఖ ఆసియాలోనే ఒక ప్రధాన కేంద్రంగా మారనుంది. దీంతో ఐటీ స్టార్టప్‌లు, రీసెర్చ్ సెంటర్లు, సెమీకండక్టర్ కంపెనీలు విశాఖకు క్యూ కట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ డేటా సెంటర్లకు అవసరమైన గ్రీన్ ఎనర్జీని సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు కూడా త్వరలో అందుబాటులోకి రానుండటంతో విశాఖ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా మార్చే ప్రయాణంలో గూగుల్ రాక ఒక పెద్ద ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# ఇక మా టైం మొదలైంది: కవిత


మొదటిపేజీ తరువాయి

గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తున్న కవిత, ఎట్టకేలకు సొంత పార్టీతో ప్రజల ముందుకు వచ్చారు.ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ అసలు పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)'ని పోలి ఉండేలా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని నామకరణం చేయడం. బీఆర్ఎస్ నుంచి వేరుగా, సొంత రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె చేసిన ట్వీట్, ఎవరిని ఉద్దేశించిందనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.

# ఎల్లమ్మ దేవాలయానికి లక్ష (1,00,000/-) రూపాయలు విరాళం అందజేసిన: మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు/ (ప్రజా వీక్షణం)

పటాన్‌చెరు నియోజకవర్గం, జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభివృద్ధి నిమిత్తం తన వంతుగా పృథ్వీరాజ్ గారు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, దేవాలయాలు సమాజంలో ఐక్యత మరియు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కలిసి ఆలయాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి , మాజీ అధ్యక్షుడు సంతోష్ నాయక్ , శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, నరేష్, సంతోష్ మరియు కాలనీకి చెందిన నాయకులు, పెద్దలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# రేపటి నుంచి పెంచలకోన బ్రహ్మోత్సవాలు... సీఎం చంద్రబాబుకు ఆహ్వానం


మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా, ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు వైభవంగా జరగనున్న పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. వారి వెంట వచ్చిన ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహూకరించారు.ఆహ్వానాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను, ఆలయ ఛైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా : రాజగోపాల్ యాదవ్

పటాన్చెరు / (ప్రజా వీక్షణం)

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ డా. శ్రీ జనక్ ప్రసాద్ చేతుల మీదుగా పటాన్చెరు పట్టణానికి చెందిన రాజ్ గోపాల్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు, రాజ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ తనపై విశ్వాసాన్ని ఉంచి ఈ బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల హక్కుల సాధన కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ గారు మాట్లాడుతూ కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి బోర్డు మెంబర్ రాజు ముదిరాజ్ , కార్మిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# తపస్య విద్యాసంస్థల్లో 'వింగ్స్ ఆఫ్ విస్డమ్' స్నాతకోత్సవం

## - ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ మోటివేటర్ తిరువీధుల వేణుగోపాల్, - డాక్టర్ మేడూరి సత్యం బాబు





**కామవరపుకోట: ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం )**

స్థానిక తపస్య విద్యాసంస్థల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో సందడిగా మారింది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచే 'వింగ్స్ ఆఫ్ విస్డమ్' గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులు నల్లటి గౌన్లు, టోపీలు ధరించి పట్టాలు అందుకుంటున్న వేళ ప్రాంగణమంతా హర్షధ్వానాలతో మిన్నంటింది.

**సమాజానికి దిక్సూచిగా ఎదగాలి**

**: తిరువీధుల వేణుగోపాల్**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మోటివేటర్, డాక్టరేట్ గ్రహీత తిరువీధుల వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
"తల్లిదండ్రుల కష్టార్జితాన్ని గుర్తించి, వారి ఆశయాలను నెరవేర్చడమే విద్యార్థులు వారికిచ్చే నిజమైన బహుమతి" అని ఆయన ఆకాంక్షించారు.

**క్రమశిక్షణే విజయానికి మూలం**

**: అతిథుల సందేశం**

మరో విశిష్ట అతిథి, ప్రముఖ వైద్యులు డాక్టర్ మేడూరి సత్యం బాబు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని సూచించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వొంటిపల్లి విజయకృష్ణ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నిరంతర అభ్యాసం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు.

**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట**

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తపస్య విద్యాసంస్థల చైర్మన్ రాజేష్ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. సంస్థ డైరెక్టర్లు రాఘవి, సౌజన్య మాట్లాడుతూ.. తమ సంస్థ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందని, 'వింగ్స్ ఆఫ్ విస్డమ్' ద్వారా విద్యార్థులు ప్రపంచాన్ని జయించే ఆత్మవిశ్వాసాన్ని పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ జగన్ వార్షిక నివేదికను చదివి వినిపిస్తూ, విద్యార్థులు కనబరిచిన ప్రతిభను అభినందించారు.

**కనువిందుగా వేడుక:**

తమ పిల్లలు పట్టాలు అందుకుంటున్న దృశ్యాన్ని చూసి తల్లిదండ్రులు ఉద్వేగానికి లోనయ్యారు. ఈ వేడుకలో విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా అమ్మవారి జయంతి వేడుకలు..

**దేవరకద్ర : ఏప్రిల్ 26 (ప్రజా విక్షణం)**



మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారము వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు 108 కలశాలతో నీటిని తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర్ శర్మ, అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకార వేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధతో హోమ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు ఆర్యవైశ్య సంఘం యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# దేవరకద్రలో కరెంటు కోతలు..

## - పట్టించుకోని నాయకులు అధికారులు..

**దేవరకద్ర : ఏప్రిల్ 26 (ప్రజా విక్షణం)**

మున్సిపాలిటీ కేంద్రంలో కరెంటు కోతలు ఉన్నా కూడా అధికారులు గానీ నాయకులు గానీ ఏమాత్రం స్పందించడం లేదు. ఒక ఎమ్మెల్యే నియోజకవర్గ కేంద్రంలో కరెంటు పరిస్థితి ఈ విధంగా ఉంటే వేరే గ్రామాల్లో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గం లో తప్ప పల్లెటూర్లో కరెంటు ఎప్పటికి ఉంటుంది. కేవలం దేవరకద్రలో మాత్రం చిన్న గాలికి చిన్న వర్షానికి కరెంటు తీయడం తప్ప వేరే పని ఉండదని ప్రజలు అంటున్నారు. ఫోన్ చేస్తే కూడా ఎ ఈ గాని సిబ్బంది గానీ ఫోన్ ఫోను ఏ మాత్రం లేప రు. కరెంటు ఎందుకు తీశారు అని అడిగితే మరికల్ నుంచి పోయింది లేదా ఇన్కమింగ్ లేదు అని సమాధానం చెబుతున్నారు. మరికెల్లో కరెంటు ఉన్నా కూడా దేవరకద్రలో మాత్రం కరెంటు ఉండదు. అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజా పద్ధతులు అధికారులు స్పందించి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 24 గంటల పాటు కరెంటు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కొరుతున్నారు.

# కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లుంది

## - బొర్రంపాలెం డ్రైనేజీ సమస్యపై సామాజిక వేత్త ఆవేదన









**టి. నర్సాపురం, ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో గల ఎం.ఆర్.సి కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోగా, అది మరింత జటిలంగా మారిందని సామాజిక వేత్త గుండె పాండురంగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాలనీ వాసుల దుస్థితిని వివరించారు. సుమారు 70 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో మూడేళ్ల క్రితం నూతనంగా డ్రైనేజీని నిర్మించారు. అయితే, ఈ డ్రైనేజీ నీరు కాలనీ వెలుపలికి వెళ్లే మార్గం లేకపోవడం, చుట్టూ రైతుల పొలాలు ఉండటంతో మురుగు నీరంతా డ్రైన్లలోనే నిలిచిపోతోంది. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆయన మండిపడ్డారు.

**ప్రజల అవస్థలు - అధికారుల నిర్లక్ష్యం:**

వ్యాధుల భయం : నిల్వ ఉన్న మురుగు నీరు దుర్వాసన వెదజల్లడమే కాకుండా, దోమలకు నిలయంగా మారింది. దీనివల్ల కాలనీ ప్రజలు సీజన్‌తో సంబంధం లేకుండా నిరంతరం రోగాల బారిన పడుతున్నారు.
నిత్యం గొడవలు: డ్రైనేజీ నీరు బయటకు పోకముందుకే ఆగిపోతుండటంతో, ఎవరి ఇంటి వద్ద వారు అడ్డుకట్టలు వేసుకుంటున్నారు. ఇది కాలనీలో ప్రజల మధ్య ఘర్షణలకు దారితీస్తోంది.
పీజీఆర్ఎస్ విఫలం: గతంలో ఈ సమస్యపై 'పీజీఆర్ఎస్' లో ఫిర్యాదు చేయగా, పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారే తప్ప ఆచరణలో ఏమీ చేయలేదని పాండురంగ విమర్శించారు.
"సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇప్పుడు పరిస్థితి 'కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు' తయారైందని కాలనీ వాసులు వాపోతున్నారు." అంటూ
గుండె పాండురంగ, సామాజిక వేత్త అన్నారు


**నిరసన హెచ్చరిక:**

ఉన్నతాధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి, డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

**దేవరకద్ర : ఏప్రిల్ 26 (ప్రజా విక్షణం)**

మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ కార్యకర్త వివాహానికి ఆదివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. నూతన దంపతుల జీవన దంపత్యము నిండు నూరేళ్ల పాటు కొనసాగాలని ఆయన కోరుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మన్యం కొండ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# వన్యప్రాణులకు దాహార్తి తీరుస్తూ.. భక్తులకు అవగాహన కల్పిస్తూ: గుబ్బల మంగమ్మ చెంత అటవీ అధికారుల ప్రత్యేక చర్యలు!

### - మంగమ్మ ఆలయ పరిసరాల్లో 'గ్రీన్' రూల్స్: అటవీ అధికారుల పహారా!

**బుట్టాయగూడెం, ఏప్రిల్ 26(ప్రజా వీక్షణం )**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుబ్బల మంగమ్మ ఆలయ పరిసరాల్లో ప్రకృతిని కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, అటవీ సంపదకు ఎలాంటి హాని కలగకుండా అధికారులు పకడ్బందీ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

**చెక్ పోస్టుల వద్దే అవగాహన..**

అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద అధికారులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భక్తులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలను, ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధం మరియు అగ్ని ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు స్వయంగా వివరిస్తున్నారు.

**ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక బోర్డులు**

ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు మార్గదర్శకంగా ఉండేలా పర్యావరణ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఏమి చేయాలి? (డస్ట్ బిన్లను ఉపయోగించడం, వన్యప్రాణుల పట్ల దయ చూపడం).

**ఏం చేయకూడదు?**

(ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం, అడవిలో మంటలు పెట్టడం).
ఇలాంటి అంశాలపై భక్తులలో చైతన్యం తెచ్చేందుకు ఈ బోర్డులు ఎంతగానో దోహదపడుతున్నాయి.

**మూగ జీవాల కోసం నీటి వనరుల ఏర్పాటు**

ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అటవీ అధికారులు జంతుప్రేమను చాటుకుంటున్నారు. అడవిలోని క్రూర మృగాలు, పక్షులు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు అటవీ అంతర్భాగంలో:

**కృత్రిమ నీటి గుంటల నిర్మాణం**

నీటి తొట్టెల ఏర్పాటు వంటి సౌకర్యాలను కల్పించారు. దీనివల్ల నీటి వేటలో వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా అటవీ ప్రాంతంలోనే స్వేచ్ఛగా విహరించే అవకాశం కలుగుతోంది. అలాగే ప్రకృతి ఒడిలో వెలసిన గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకునే భక్తులు, అటవీ శాఖ అధికారుల సూచనలను పాటించి పర్యావరణాన్ని కాపాడాలని అధికారులు కోరుతున్నారు.



# 8 గంటల పని దినం కై మేడే స్ఫూర్తితో పోరాడాలి

### - ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు
### - కెవి రమణ పిలుపు

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 26(ప్రజా వీక్షణం)**

140వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఆదివారం జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్ లో విడుదల చేయడమైనది ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ మాట్లాడుతూ నాలుగు లేబరు కోడ్లు రద్దు చేస్తూ, రాష్ట్ర అసెంబ్లీ తీర్మాణంతో రద్దు చేయబడిన 8 గంటల పనిదినం తిరిగి అమలు చేసేంత వరకు మేడే ఉద్యమ స్ఫూర్తితో సమరశీల పోరాటాలను నిర్మించాలని అన్నారు దేశంలోని కార్మిక వర్గాన్ని 140 సంవత్సరాల క్రితం నాటి పరిస్థితులకు నెట్టి వేసేందుకు తెచ్చిన నాలుగు లేబరు కోడ్లను రద్దు చేసేంత వరకు నిరంతరం పోరాడాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ వంటి సంక్షేమ చట్టాలను మెజారిటీ కార్మిక వర్గానికి ఈ కోడ్స్ అందకుండా చేస్తాయన్నారు. ఇప్పటికే యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా తరచు పలు రాష్ట్రాల్లో పెద్ద పెద్ద భారీ పారిశ్రామిక ప్రమాదాలు జరగడం పదుల సంఖ్యలో కార్మికులు చనిపోవడం చూస్తున్నామని కోడ్స్ వలన వారికి భద్రత పట్ల ఎలాంటి జవాబుదారీ తనం లేకుండా పోతుందని అన్నారు. ఫ్లోర్ వేజ్ పేరుతో కార్మికుల జీతాలు దిగజారుతాయని కావున లేబరు కోడ్లను రద్దు చేసేంత వరకు ముఖ్యంగా 8 గంటల పని దినం కొరకు కార్మిక వర్గం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు గంపల వెంకటేశు పోడిదోలు దుర్గారావు దున్న రాధాకృష్ణ కొత్తూరు సీతయ్య చిన్న శ్రీను ముప్పిడి పల్లయ్య ముప్పుడి వెంకటేష్ ఎమ్ చిన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి

### - వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ రవి, ఆర్యవైశ్య ప్రతినిధులు





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి అదనపు కలెక్టర్ ఎన్ రవి, ఆర్యవైశ్య ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాల ను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైన సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్య వైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆర్య వైశ్యుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా యువజన క్రీడ అధికారి కొత్త ప్రశాంత్, ఆవోపా జిల్లా అధ్యక్షులు దొంతుల ఈశ్వరయ్య, కార్యదర్శి భాస్కర్ రావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్, కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, కోశాధికారి వీరయ్య, గంప రజిత, పోకల దేవి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహాసభ ప్రెసిడెంట్ అంచూరి విజయ్ కుమార్, ఏసీపీఎస్ ప్రెసిడెంట్ నాగమల్ల మధుకర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశయాలు అందరికీ ఆదర్శనీయం..

### - మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి..





**దేవరకద్ర : ఏప్రిల్ 26 (ప్రజా విక్షణం)**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు వాసవి మాత ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారము దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వము వాసవి మాత జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించినందుకు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింస మరియు ధర్మరక్షణ కోసం బలిదానం చేసిన వాసవి మాత ఆశయాలు నేడు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అందుకు నేడు లోక కళ్యాణం కోసము అమ్మవారి చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఉమా రాజు, ఏడో వార్డు కౌన్సిలర్ బీరప్ప,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్నయ్య శెట్టి, చంద్రయ్య, నాగులు, హరికాంత్, రఘు, ఈశ్వర్, చంద్రశేఖర్, గురువయ్య, నర్సింలు, గిరి శంకర్,శేఖర్, నరేష్, ప్రొద్దుటూరు శ్రీనివాసులు,యువజన సభ్యులు ఆవోప నాయకులు మున్సిపల్ అధికారి సీత నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం వద్ద కూడా వాసవి మాత జయంతి కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా జరుపుకున్నారు. వాసవి మాత చిత్రపటానికి వెంకట రాములు పూలమలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు ఆవోప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయాలయంలో అనైరా పుట్టినరోజు సేవా వేడుకలు

### - గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ అధినేత చెన్న త్రికాల

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)**

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వృద్ధులకు సేవలందిస్తున్న హృదయాలయంలో చిన్నారి అనైరా పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించామని గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ అధినేత చెన్న త్రికాల తెలిపారు. ఆమె తల్లిదండ్రులు విద్యా, సుస్విత్ అందించిన రూ.33,000 విరాళంతో అక్కడ నివసిస్తున్న వారికి బట్టలు, కేక్ పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నామని చెప్పారు.
హృదయాలయంలో ప్రస్తుతం 51 మంది అంధులు, పక్షవాతంతో బాధపడుతున్న వారు, మానసిక వికలాంగులు, చెవిటి, మూగ వారు నివసిస్తున్నారన్నారు. వీరిని చూసుకునేందుకు కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే ఉండటం బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు, గ్యాస్, బట్టలు, ఫిజియోథెరపీ చికిత్సలకు అవసరమైన నిధుల కొరత తీవ్రంగా ఉందన్నారు. గ్యాస్ కొరతతో కట్టెలతో వంట చేయాల్సి వస్తుండటంతో సిబ్బంది ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని చెప్పారు. దేశ, విదేశాల దాతలు, సంస్థలు, సీఎస్ఆర్ బృందాలు ముందుకొచ్చి



హృదయాలయానికి సహాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యా, సుస్విత్, చిన్నారి అనైరాకు కృతజ్ఞతలు తెలిపారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ప్రత్యేక పాఠశాలల్లో పుట్టినరోజులు లేదా ప్రత్యేక సందర్భాలు జరుపుకోవాలనుకునే వారు తమను సంప్రదించాలని చెన్న త్రికాల వివరించారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
27 సోమవారం, ఏప్రిల్ 2026
5
www.prajaveekshanam.in

# మధ్యాహ్నపు వారిగూడెం లో ఉచిత వైద్య శిబిరం: 60 మందికి పరీక్షలు

**టీ. నర్సాపురం, ఏప్రిల్ 26: (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ.నరసాపురం మండలంలోని మధ్యాహ్నపువారి గూడెం కొత్త రామాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పీపుల్స్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం ప్రజా వైద్యశాల వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**ఉచితంగా వైద్య సేవలు మరియు మందుల పంపిణీ**

ఈ శిబిరంలో ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వజ్ర కిరణ్, మరియు డాక్టర్ సునీత రోగులకు మొదటగా వైద్య పరీక్షలు నిర్వహించారు అలాగే సుమారు 60 మంది గ్రామస్తులు ఈ శిబిరానికి హాజరుకాగా, వారికి అవసరమైన వైద్య సలహాలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ కుడా చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**పాల్గొన్న ముఖ్యులు**


ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల సిబ్బందితో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా:గుండే వెంకట్రావు (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు) మరియు మడకం కుమారి, కలపాల గాంధీ,ఎడ్లపల్లి రాంబాబు గ్రామస్తులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేసిన వైద్య బృందాన్ని మరియు పీపుల్స్ హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**దేవరకద్ర : ఏప్రిల్ 26 (ప్రజా విక్షణం)**

దేవరకద్ర మున్సిపాలిటీ లో ఆదివారం శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన గోపాల్ కుమారుడి వివాహశుభకర్యం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులుఆల వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, దొబ్బలి ఆంజనేయులు, డోకూర్ నరేందర్, చల్మా రెడ్డి, మైనారిటీ నాయకులు హస్నోద్దీన్, రెహమాన్, రియాజ్. అజ్జు జమాల్. భార్గవ్, కొండల్, రవి, తదితరులు బి ఆర్ యస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు



**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం),**



వాసవి మాత జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఏలూరు రోడ్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలోని అమ్మవారికి ఆలయ అర్చకులు ఆదిత్య శర్మ అర్చకత్వంలో ఆదివారం సుప్రభాత సేవ నిర్వహించారు. శ్రీమాన్ చక్క వెంకట రామ రమణమూర్తి, రాధా దంపతులతో విఘ్నేశ్వరపూజ,108 వెండి కలశములతో కలశ పూజ,108 సువాసినిలతో వెండి కలశములతో ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి తదనంతరం అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృతాలు, ఫలరసాలు, సుగంధ ద్రవ్యాలతో పసుపు కుంకుమలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు, లలిత సహస్ర పారాయణం, అమ్మవారికి చేయడం జరిగింది. భక్తుల సహకారంతో అమ్మవారికి సుమారు 10 కేజీలు వెండితో చేయించిన వెండి కమలం పీఠం,



వివిధ రకాలైన పుష్పములతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. వాసవి క్లబ్ వారిచే ఉదయం 100. మందితో బైక్ ర్యాలీ చేశారు.పోస్ట్ ఆఫీస్ రోడ్లో చెన్నా రవి శంకర్ దాతృత్వంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం సుమారు 1500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొర్లపర శ్రీరామచంద్రమూర్తి, సెక్రటరీ నున్న బాలా త్రిపురసుందరరావు, ట్రెజరర్ భోగవల్లి రమేష్, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆలపాటి కృష్ణ కుమార్, ఆర్య వైశ్య సంఘము పూర్వాధ్యక్షులు పేరూరు కాశయ్య, గ్రంధి సత్యనారాయణ, వభిలిశెట్టి నటరాజ్, ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్లు పి వెంకట్రామయ్య, కే సూరిబాబు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీత, ట్రెజరర్ భోగవిల్లి శ్యామల, వాసవి క్లబ్ సెక్రటరీ ముత్త శ్రీధర్, వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు, మానేపల్లి సుబ్రమణ్యం, ఏకాంబరం, రాంపండు సన్నిధి సూర్యనారాయణ పసుమర్తి అనిల్ వాసవి క్లబ్ డైరెక్టర్స్ , గ్రంధి వీర్రాజు, మల్లికార్జున ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్ శారదారాణి, మహిళా విభాగం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మంద పద్మావతి ఆర్యవైశ్య సంఘం డైరెక్టరర్స్, వాసవి క్లబ్ డైరెక్టర్ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)**



ఎండ తీవ్రతతో వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా పురపాలక మున్సిపల్ పట్టణంలోని 5వ వార్డు పాలిటెక్నిక్ కాలేజీ వెనుకాల శాంతి నగర్ లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అదే కాలనీకి చెందిన కోకిల తిరుపతి (43) ఉప్పర పని చేస్తూ తద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు వారి పనిలో భాగంగానే శుక్రవారం ఉప్పర పనికి వెళ్లి అస్వస్థకు గురయ్యాడు. ఆరోజు రాత్రి ఇంటికి వచ్చి నిద్రపోగా కుటుంబ సభ్యులు ఎంత లేపిన లేవకపోవడం తో, హుటాహుటిన పరకాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న వైద్యులు ఎంజిఎం ఆసుపత్రి కి పంపించారు. ఆదివారం చికిత్స పొందుతూ ఉదయం తిరుపతి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య స్వప్న, ఒక కుమార్తె ఉన్నారు. ఇంట్లో ఒక పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు రోదనలతో దుఃఖ సముద్రంలో కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నిరుపేద కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీ ప్రజలు కోరారు.

# పుట్ల గట్ల గూడెం లో ఘనంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ సతీమణి జన్మదిన వేడుకలు

**జంగారెడ్డిగూడెం, ఏప్రిల్ 26 ( ప్రజా వీక్షణం)**


చింతలపూడి శాసనసభ్యుడు సొంగా రోషన్ కుమార్ సతమణి విజయమ్మ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్ల గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శీలం వెంకటరాజు అధ్యక్షతన జరిగాయి.కార్యక్రమం లోమాజీ జడ్పి టిసి శీలం రామచంద్రరావు కేక్ కట్ చేయగా నాయకులు శీలం కృష్ణంరాజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు శీలం వెంకటరాజు మాట్లాడుతూ మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు బ్యాక్ బోన్ గా నిలబడి ఆయన విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఎమ్మెల్యే రోషన్ కుమార్ విజయం వెనుక ఆయన సతీ మణి విజయమ్మ పార్టీకి కార్యకర్తలకి ఎల్లప్పుడూ అండగా ఉంటారనిఆశిస్తున్నా మని పేర్కొన్నారు.భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిమ్మలగూడెం సర్పంచ్ మణికే సత్యనారాయణ,గుర్రం సూర్య రావు, ఆళ్ల బాలు, జనసేన నాయకులు శీలం వెంకటరాజు, కౌలూరు శేఖర్, చంటి, తెలుగుదేశం యువత గుర్రం గణేష్, గుర్రం రామకుమార్, గుర్రం కిషోర్, గుర్రం పవన్ కుమార్, ధనుకొండ లక్ష్మణ, గండికోట నాగు ,తనుబోయిన రాజు, తనుబోయిన వెంకటేష్, చేనిబోయిన దుర్గారావు, దండ్రు దుర్గారావు, చేనిబోయిన మంగరాజు, కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హాసన్ పర్తి లో లో ఆర్టీసీ కార్మికుల సంబరాలు

## - సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన
## - ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల చిరకాల వాంఛల ను తీరుస్తూ 11 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం, విలీన ప్రక్రియపై సానుకూల నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ హసన్ పర్తి మండలం హాసన్ పర్తి లో ఆదివారం ఆర్టీసీ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కె నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్లక్ష్యం చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కష్టాలను స్వయం గా విని సమస్యలను పరిష్కరించిందని కొనియాడారు. 11% పీఆర్సీ ఇవ్వడంతో పాటు, యూనియన్ ఎన్నికలకు అనుమతినివ్వడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాల్లో ఈ నిర్ణయం కొండంత ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. సంబరాల అనంతరం నేతలు స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ప్రయాణికులతో ముచ్చటించారు. ఉచిత బస్సు సౌకర్యం (మహాలక్ష్మి పథకం) ఆర్టీసీ బలోపేతంపై ప్రజల సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి గొర్రె కిరణ్ దేవస్థానం మాజీ చైర్మన్లు ఆరెల్లి వెంకటస్వామి బస్కూరి శ్రీనివాస్ మర్రి ప్రభాకర్ తాళ్ళ మధు పెద్దమ్మ నరసింహా రావు వేల్పుల సంపత్ గారిగ రాజు జన్ను అశోక్ బిగుళ్ల సురేష్ బోడ కిషోర్ వల్లల గంగన్న 65 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఏరూకొండ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య మహిళా నాయకురాలు తంగళ్ళపల్లి అరుణ కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో జెండా పండుగకు పిలుపు

**(ప్రజా వీక్షణం) మోటకొండూరు:**

ఏప్రిల్ 26:లి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మోటకొండూరు మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బోట్ల యాదయ్య ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.సమావేశానికి పిలుపు ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన విభాగం, విద్యార్థి విభాగం, సోషల్ మీడియా నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని బోట్ల యాదయ్య కోరారు.

## మే 11 నుండి 'అఖిల భారత ఐక్య రైతు సంఘం' జాతీయ మహాసభలు

- జంగారెడ్డిగూడెంలో గోడ పత్రికల ఆవిష్కరణ..

పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్

**జంగారెడ్డిగూడెం,ఏప్రిల్ 26: (ప్రజా వీక్షణం)**

అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జంగారెడ్డిగూడెం కోర్టు సమీపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను నాయకులు ఆవిష్కరించారు.

**షెడ్యూల్ ఖరారు:**

తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు వేదికగా ఈ జాతీయ మహాసభలు జరగనున్నాయి.
మే 11: భారీ ప్రదర్శన మరియు బహిరంగ సభ.
మే 12, 13: జాతీయ మహాసభల ప్రతినిధుల సమావేశం.

**నిర్వాసితుల గోడు పట్టదా? కెచెల రంగారెడ్డి**

ఈ సందర్భంగా సంఘం జాతీయ కన్వీనర్ కెచెల రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు కీలకం కానున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మే 11న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.
రాష్ట్ర కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. పోలవరం ముంపు నిర్వాసితులకు 41.15 కాంటూరు పరిధిలో పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ (=&=) ప్యాకేజీ అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

సమావేశంలో రైతు సంఘం నేతలు ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు:
యువతకు ప్యాకేజీ: 2022ను కటాఫ్ తేదీగా పరిగణించి, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి.

**కాంటూరు నిబంధనల తొలగింపు:**

మండలాన్ని యూనిట్‌గా తీసుకుని, 45.72 కాంటూరుతో సంబంధం లేకుండా నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలి.

**భూ పరిహారం:**

సాగు భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి.

**అర్హుల జాబితా:**

'నాన్-రెసిడెన్షియల్' పేరుతో జాబితా నుండి తొలగించిన నిర్వాసితులను తిరిగి చేర్చుకుని, వారికి న్యాయం చేయాలి.

**పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, పి. ఆశీర్వాదం, వి. ఆర్లప్ప, బి. సత్యనారాయణ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద హ్యాండ్ బోర్ పంపు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలం గాంధీ బొమ్మ సెంటర్ నందు నేరేళ్ల చెరువు కట్ట ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్ పంపు, ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.అనంతరం, స్థానిక రైతులు నూతన పశు వైద్యశాల ఏర్పాటు, బతుకమ్మ ఘాట్ వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కి వినతి పత్రం అందజేశారు.రైతులు సమర్పించిన వినతి పత్రాలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతూరి వెంకన్న, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, కురం రవి, క్రిష్ణ, మహిళా నాయకులు, స్థానిక రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)**

భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు టీపీటీ ద్వారా స్వీయ గణన విధానం, దాని ప్రాముఖ్యతపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సమయ పాలన, ఖచ్చితత్వం పెరగడమే కాకుండా పారదర్శకత కూడా మెరుగు పడుతుందని పేర్కొన్నారు.
ఇందుకుగాను మొదట ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.గ్రశీజ.అఅ లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చా ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు.తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్ర పరచాలన్నారు. మే 11 తర్వాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.
స్వీయ గణనలో కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అంశాలను సరిగ్గా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఖచ్చితమైన డేటా అందు బాటులోకి వస్తుందని తెలిపారు. అధికారులు ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధులు కూడా స్వీయ గణన పై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్




ఆదేశించారు. సెన్సెస్ అవేర్నెస్ లో భాగంగా క్యాప్ లు పంపిణీ చేసి విస్తృతంగా అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంల అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడి పుష్పలత, దుర్గరాజ్ సుభాష్ , జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్ వివిధ శాఖల అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వీయగణన పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- ఆన్లైన్ ప్రక్రియ చాలా సులువు, ప్రతీ ఒక్కరూ స్వీయగణన చేసుకోవాలి
- స్వీయగణనపై అవగాహనకై ఏలూరులో 5కె రన్ ప్రారంభించి అధికారులు, ప్రజలతోకలిసి రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- వాహనదారులకు, బస్సు ప్రయాణీకులు ప్రతీ ఒక్కరినీ కలిసి స్వీయగణనపై అవగాహన కలిగించిన కలెక్టర్









**(ఏలూరు, :ఏప్రిల్, 26 ( ప్రజా వీక్షణం )**

స్వీయ గణనపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. స్వీయగణనపై అవగాహనకై ఆదివారం ఏలూరులోని ఇండోర్ స్టేడియం నుండి 5కె రన్ ను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. 5కె రన్ ఏలూరులోని ఇండోర్ స్టేడియం నుండి శాంతినగర్ వరకు మరియు తిరిగి ఇండోర్ స్టేడియం వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 16వ జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు ప్రజలకు ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.గ్రశీజ.అఅ పోర్టల్ ద్వారా స్వీయ గణనకు అవకాశం కల్పించిందన్నారు. వెబ్సైటు కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల పేరు, చిరునామా, గృహం, విద్యుత్, త్రాగునీరు వంటి ప్రాథమిక సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, అనంతరం ఒక యూనిక్ కోడ్ వస్తుందన్నారు. జనగణన సిబ్బంది గణన సమయంలో ఇంటికి వచ్చినప్పుడు ఆ యూనిక్ కోడ్ సహాయంతో మిగిలిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్వీయగణన ఆన్లైన్ ప్రక్రియ చాలా సులువు అని, ప్రతీ ఒక్కరూ స్వీయగణన చేసుకోవాలన్నారు. స్వీయ గణన నమోదు పూర్తిగా స్వచ్ఛందమని అన్నారు. జాతీయ స్థాయి కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ నమోదు ప్రక్రియ వల్ల ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని లేదా ప్రయోజనాలు ఆగిపోతాయనే అనుమానాలు వద్దని స్పష్టం చేశారు. ఇది పూర్తిగా దేశ,రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమమని వివరించారు. సదరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు, కూడా ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.గ్రశీజ.అఅ పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ అధికారులు ఈ జాతీయ స్థాయి కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, . అన్ని జనాభా సమూహాలను లక్ష్యంగా చేసుకుని గణన పూర్తి చేయడానికి మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి, స్వీయ గణనపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.
5కె రన్ లో రోడ్డుపై ప్రజలకు, ఆటో డ్రైవర్లు, వాహనదారులను ఆపి స్వీయగణన గురించి కలెక్టర్ తెలియజేసారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణీకులను కలిసి స్వీయగణన గురించి కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.
కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ కిషోర్, మున్సిపల్ కమిషనర్ ఏ. భానుప్రతాప్, డిఎంహెచ్వో డా. శోభ, ఎంఆర్ఓ, డిఈఓ వెంకటలక్ష్మమ్మ , డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, , సెట్వెల్ సిఈఓ ప్రభాకర్, డిసిపీఓ సూర్య చక్రవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఐసిడిఎస్ పిడి శారద, డిఆర్డిఎ పిడి విజయలక్ష్మి, , మెప్మా పీడీ రాజబాబు,, , డిఎం సివిల్ సప్లై శివరామమూర్తి,,డిఎస్డిఓ అజీజ్, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరతలేదు

## - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం అభిషేక గౌడ్

ఏలూరు, ఏప్రిల్, 26( ప్రజా వీక్షణం )

ఏలూరు జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ స్పష్టం చేశారు. జిల్లాలో డీజిల్ కొరతపై వస్తున్న వదంతులపై జెసి తన క్యాంపు కార్యాలయంలో పాత్రికేయల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో డీజిల్ కొరతపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు లోనవుతూ పెట్రోల్ బంకుల వద్ద అధిక సంఖ్యలో చేరుతున్నారని పేర్కొన్నారు. అవసరం లేకపోయినా డీజిల్‌ను నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందని చెప్పారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని జేసి సూచించారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. ఇంధన కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా లో 232 పెట్రోల్ బంకులలో పెట్రోలు, డిజిల్స్ కు సంబందించి ఎలాంటి ఇబ్బంది లేదని, వదంతులు నమ్మి కొరత ప్రజలు అధికంగా కొనుగోలు చేయడం కారణంగా శనివారం 28 బంకులలో కొంతమేర డీజిల్ కొరత ఏర్పడిందని, ఈరోజు ఆదివారం అయినాప్పటికీ పెట్రోల్ కంపెనీల వారితో మాట్లాడి, సదరు బంకులలో కూడా ఈరోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా పూర్తిస్థాయిలో డీజిల్ అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. . జిల్లా ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొంతమంది రైతుల పేరుతో క్యానులు, డ్రమ్ములలో డీజిల్ కొనుగోలు చేస్తున్నారని, అటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. రబీలో ధాన్యం కొనుగోలు సంబంధించి రవాణా చేసే వాహనాలకు ఇటువంటి డీజిల్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ధాన్యం లారీలకు డీజిల్ సమస్య ఉంటే వెంటనే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువస్తే, టోకెన్ అందించి దగ్గరలోని బంక్ లలో డీజిల్ అందిస్తున్నమన్నారు. అదే విధంగా ఆక్వా కల్చర్కు సంబంధించి డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నమన్నారు. డీజిల్ వినియోగం పెరిగిన కారణంగా గతవారం కన్నా ఈ వారం 10% ఎక్కువగా డీజిల్ ను బంకులలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రూ.1000, 1500/- వినియోగించే కార్ల యజమానులు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అవాస్తవాలకు ఆందోళనతో కూడా ట్యాంక్ ఫుల్ చేయించుకుంటున్నారన్నారు.



సోషల్ మీడియాలో అవాస్తవాలు వ్యాపింప చేసే వారి పై కేసులు నమోదు-జేసి జిల్లాలో పెట్రోలు డీజిలు కొరత ఏర్పడనున్నదని అవాస్తవాలను సోషల్ మీడియా ద్వారా వ్యాపింపజేసి, ప్రజలను ఆందోళనకు గురి చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని జాయింట్ కలెక్టర్ అభిషేక గౌడ హెచ్చరించారు.

# ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## - డీజిల్ కొరత ఉందన్న అవాస్తవాలు వ్యాప్తితో ప్రజలు భయాందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

## - ధాన్యం సేకరణ లారీలకు, ఆక్వా చెరువులకు అవసరాలకు సరిపడా డీజిల్ అందించాలి

## - డీజిల్ కొరతపై అత్యవసరంగా జిల్లా కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యేలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర గృహ నిర్మాణ,

## - సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

ఏలూరు, ఏప్రిల్, 26 ( ప్రజా వీక్షణం )

ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత అంశంపై జిల్లా కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో డీజిల్ కొరత ఉందని మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, ప్రజల అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రజలకు అందుబాటులో ఉంచి ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బంకులలో సరిపడా డీజిల్ నిల్వలు ఉన్నాయని ప్రజలకు తెలియజేసి, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా చూడాలన్నారు. ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమన్వయము చేసుకుని జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏ బంక్ లోనూ పూర్తి నిల్వలు అయిపోకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలలో మాట్లాడి, జిల్లా అవసరాల మేరకు ఆయిల్ సరఫరాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి నుండి కూడా ఆయిల్ నిల్వలు పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలన్నారు. డీజిల్ కొరత ఏర్పాటుడుతుందనే ప్రజలు పెద్దమొత్తంలో డీజిల్ కొనుగోలు చేయకుండా వారికి అవగాహన కలిగించాలన్నారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రకటనలు జారీ చేయాలనీ, . అవసరానికి తగిన విధంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇదే సమయంలో, డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరాల మేరకు డీజిల్ ను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీజిల్ కు ఎటువంటి కొరతా లేదన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో డీజిల్ కొరతపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు



లోనవుతూ పెట్రోల్ బంకుల వద్ద అధిక సంఖ్యలో చేరుతున్నారని పేర్కొన్నారు. అవసరం లేకపోయినా డీజిల్‌ను నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందని చెప్పారు. అయినప్పటికీ డిమాండ్ మేర సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సగటున రోజుకు 365 కిలో లీటర్ల డీజిల్ వినియోగం జరుగుతున్నదని, డీజిల్ కొరత వస్తుందన్న వదంతులతో గత వారం రోజులుగా 10 నుండి 20 శాతం అధికంగా కొనుగోళ్లు పెరిగాయని, అందుకు అనుగుణంగా సరఫరా ను కూడా పెంచామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు జిల్లాలో ఎటువంటి కొరత లేదని మంత్రికి స్పష్టం చేశారు.

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ), చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లు మాట్లాడుతూ డీజిల్ నిల్వలు ఐపోతున్న బంకులు వివరాలు ముందుగానే తెలుసుకుని వాటికి డీజిల్ సరఫరాకు చర్యలు



తీసుకోవాలన్నారు.

ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమ ప్రాంతంలో ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధి జగదీష్ , హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి మహేష్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి సూర్య లు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో గత వారంరోజులుగా సాధారణం కన్నా 10 నుండి 20 శాతం మేర అధికంగా డీజిల్ సరఫరాను చేస్తున్నామన్నారు. డిమాండ్ ను అనుసరించి పెట్రోల్, డీజిల్ సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు.

# సేవాలాల్ మహారాజ్ హతిరం బావుజి లా జీవిత చరిత్ర వివరణ

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26

రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో బంజారుల ఆరాధ్య దైవం యుగ పురుషుడు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు హథి రామ్ బావోజి లా జీవిత చరిత్ర ను గురించి రచయిత్రి సునీత బాలాజి రాథోడ్ క్లుప్తంగా వివరించడం జరిగింది. హతిరామ్ భావోజీ వెంకటేశ్వర స్వామికి ఎంతటి భక్తుడొ వివరించడం జరిగింది .మరియు శ్రీ శ్రీ శ్రీ సంత సేవలల్ మహారాజ్ పుట్టుపూర్వకల గురించి వివరించి తను రాసిన పుస్తకాలను గ్రామ పెద్దలందరికీ పంచడం జరిగింది. బంజరులందరూ తమ పూర్వీకులు యొక్క జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలని ముఖ్యంగా యువత సంత సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర గురించి తెలుసుకొని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానోత్ భీమ్లా నాయక్, భూక్యా బాలు నాయక్, భూక్యా నరేష్ నాయక్, బాణోత్ రాంలా, రమేష్, మల్సూర్, భాస్కర్, నాగి, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# పల్లె ప్రజల చెంతకు యూనియన్ బ్యాంక్ సేవలు

(ప్రజా వీక్షణం)చండూరు/గట్టుప్పల్ మండలం ఏప్రిల్ 26

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మర్రిగూడెం మండలం శివన్నగూడ బ్రాంచ్ లో బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు,పరిసర ప్రాంతాల ప్రజలు నామాపురం గ్రామంలోనే డబ్బులు జమ చేసుకోవడం గాని డబ్బులు తీసుకోవడం గాని బ్యాంకుకు వెళ్లకుండా నామాపురం గ్రామంలోనే చేసుకోవచ్చని అలాగే రైతులు క్రాప్ లోను తీసుకొని ఒక సంవత్సరంలోపు చెల్లించాలని ఒక సంవత్సరం దాటినచో అపరాధ వడ్డీ పడుతుందని బ్యాంక్ అధికారులు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్, నామాపురం సర్పంచ్ భీమనపల్లి రాములు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# విశ్వ శ్రేయస్సు కోరేదే సనాతన ధర్మం

## - బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్'కుమారశాస్త్రి

## - మహిళల సామూహిక కుంకుమార్చనలు

## - ఘనంగా వాసవి జయంతి వేడుకలు

కోరుట్ల (ప్రజా వీక్షణం)

విశ్వంలోని సర్వ జీవుల శ్రేయస్సు కోరేదే మన సనాతన ధర్మమని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పేర్కొన్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో వాసవిమాత మూల విరాట్టు, ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేక అర్చనలతో పాటూ మహిళల సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ మేము, మా వర్గం మాత్రమే బాగుండాలి, అనే తత్వం కాకుండా 'సర్వేజనా సుఖినోభవంతు' అనే సర్వ మానవ శ్రేయస్సును కోరేది కేవలం సనాతన హిందూ ధర్మమేనని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుండి దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటి ధార్మిక కార్యక్రమాల్లో ఆర్యవైశ్యుల త్యాగనిరతి, దానగుణం గొప్పదని అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య సంఘు అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, మంచాల జగన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

## - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)

మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని జామా మజీద్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షుడు హలీం, కోశాధికారి ఇస్మాయిల్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ వాజీద్, సంఘం సభ్యులు నయిూమోద్దీన్, సర్వర్, సయ్యద్ రఫీక్, ఫైసల్, జుబేర్, ఇమాం, కాంగ్రెస్ నాయకులు కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, పెద్దమ్మ నరసింహరాములు, వెంకటస్వామి, గరిగె రాజు తదితరులు పాల్గొన్నారు.




# వ్యక్తి కనపడుటలేదు ఆచూకీ తెలిస్తే తెలుపగలరు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం న్యూస్)

మహమ్మద్ బషీర్ తండ్రి యాకూబ్ అలీ, వయస్సు 60 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: కూలి, ఆర్/ఓ ఈద్గా, బొక్కలగడ్డ, హన్మకొండ అను వ్యక్తి మతిస్థిమితం సరిగా లేక తేదీ 17.04.2026 రోజున మధ్యానం 03.00 గంటల సమయంలో తన ఇంటి నుండి వెళ్లిపోయినాడు. ఇట్టి వ్యక్తి ఆచూకీ తెలిసినచో క్రింద తెలిపిన ఫోన్ నంబర్ లకు సమాచారం తెలుపగలరు. పోలీస్ స్టేషన్ హన్మకొండ: 8712585002.
ు× హన్మకొండ :- 8712585083.
జ× హన్మకొండ :- 8712585113.



# శ్రీరామవరంలో ఘనంగా ప్రసన్న కుమార్ - లక్ష్మీ మౌనికల వివాహం

## - వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

టి. నర్సాపురం, ఏప్రిల్ 26:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం,టి. నర్సాపురం మండలం శ్రీరామవరం గ్రామంలో వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక ద్వారకాతిరుమల వైష్ణవి కళ్యాణ మండపంలో కాల్నీడి వీర్రాజు - నాగలక్ష్మి దంపతుల కుమారుడు ప్రసన్న కుమార్, లక్ష్మీ మౌనికల వివాహ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ గుంట పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాధనాల బూసిబాబు, లవంకుల శ్రీ రంగ వరప్రసాద్, సంక్రాంతి సతీష్, కాకర్ల అప్పలరాజు, కాల్నీడి కొమరయ్య నాయుడు మరియు కాల్నీడీ జమీందారు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.అలాగే నూతన వధూవరులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేసారు.అంతేకాకుండా వివాహ వేడుకలో భారీ సంఖ్యలో బంధుమిత్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.నాయకులకు సాదరంగా స్వాగతం పలికిన కాల్నీడి వీర్రాజు కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతన జంట నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# కేజీ హెచ్ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స పై ఆవగహన శిబిరం

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26

ఆదివారం కేజీ హెచ్ హాస్పిటల్, డాక్టర్స్ శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు , డా అమినేశ్ రెడ్డి ముదిరెడ్డి డా ,అభిలాష్ రెడ్డి, డా ,విష్ణు ప్రియ , డా,మానస.డా,ఏడుకొండలు , డా,అల్తాఫ్ గంగిడి శ్రీనివాస్ రెడ్డి , పువ్వల నాగేశ్వరావు మరియు వివిధ గ్రామాల నుంచి మండలాల నుంచి జిల్లాల నుంచి వచ్చినటువంటి ఆర్ ఎంపీ డాక్టర్స్ , కె జి హెచ్ సిబ్బంది శ్రీ రక్ష హాస్పిటల్ సిబ్బంది,హెల్త్ కేర్ సిబ్బందికి ప్రత్యేక ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

## - ఆత్రం సుగుణక్క..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 26(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బజార్ వాడి లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గంగిశెట్టి కళావతి -రవి దంపతుల నిర్మించుకున్న నూతన గృహానికి, గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రంధాలయ ఛైర్మన్ కాప్రే అనిల్ కుమార్, ఆసిఫాబాద్ మార్కెట్ చైర్ పర్సన్ ఇరుకుల మంగ,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.గృహ యజమానికి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే వేలాది కుటుంబాలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం గౌరవంగా జీవించాలంటే సొంత గృహం అత్యంత అవసరమని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు జాడి వినోద్,గోవింద్,స్వప్న రాణి, వైస్ ప్రెసిడెంట్ భీమ్ రావ్,టౌన్ ప్రెసిడెంట్ రఫిక్, మాజి ఎంపీటీసీ సిడాం తిరుపతి,షైక్ అసద్,ఎల్లూరి రాము, హనుమండ్ల సాయి, ఖలీం, సైలెందర్,నిఖిల్,బండి సాయి,బజార్ వాడి కాలనీ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మాజీగూడెంలో మినీ బస్టాండ్ ప్రారంభం

## - ఆర్టీసీ బస్సులో సామాన్యుడిలా ఎమ్మెల్యే ప్రయాణం

లింగపాలెం ఏప్రిల్ 26: (ప్రజా వీక్షణం)

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ బస్టాండ్‌ను ఆయన ఘనంగా ప్రారంభించారు.

**అభివృద్ధికి బాటలు.. ప్రజలకు సౌకర్యం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మినీ బస్టాండ్ ఏర్పాటుతో విద్యార్థులకు, ఉద్యోగులకు మరియు నిత్యం ప్రయాణించే సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామాల ప్రగతితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**బస్సులో ఎమ్మెల్యే ముచ్చట్లు: పథకాలపై ఆరా**

బస్టాండ్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రోషన్ కుమార్ తన నిరాడంబరతను చాటుకున్నారు. ఒక సామాన్య ప్రయాణికుడిలా స్వయంగా టికెట్ కొనుగోలు చేసి, ధర్మాజీగూడెం నుంచి ఏలూరు రోడ్ వరకు పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా:

**మహిళా ప్రయాణికులతో ముచ్చట్లు:**

బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ఆత్మీయంగా మాట్లాడారు. 'శ్రీ శక్తి' పథకం ద్వారా అందుతున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ నిబద్ధత : మహిళల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన**

: నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితి, ప్రజలకు అందుతున్న ఇతర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రయాణికులతో నేరుగా చర్చించారు. అలాగే ఎమ్మెల్యే స్వయంగా బస్సులో ప్రయాణించడాన్ని చూసి స్థానిక ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




# పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి

- చలివేంద్రం ఏర్పాటు కేంద్ర ప్రాంతం నా డివిజన్ పరిధి కాదు
- ప్రభుత్వాన్ని నిందిస్తూ విమర్శలు చేసే యోచనను విరమించుకోండి.
- 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరిక.

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26

పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి... కానీ... తమ ప్రభుత్వాన్ని నిందిస్తూ... విమర్శలు చేసే యోచనను విరమించుకోండి అని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరించారు. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు వివాదాలకు తావివ్వకూడదని, రాజకీయపరంగా జరిగే విమర్శ, ప్రతి విమర్శలు ఆరోగ్య దాయకమైనని ఆయన అన్నారు.. పుణ్యం ఫలించే కార్యక్రమాలను అసత్య ఆరోపణలతో ప్రతి విమర్శలతో పరోక్ష సంభాషణల దాడితో దిగడం సరైన సంస్కృతి కాదని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తీవ్రంగా ఖండించారు.. చలివేంద్రం ఏర్పాటు జరిగిన ప్రాంతం 20 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ పరిధి అని ఆయన హితవు పలికారు.



# ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభం

## సామాజిక బాధ్యతను చాటుకుంటున్న గాంధీజీ ఫౌండేషన్

(ప్రజా వీక్షణం) చండూరు మండలం ఏప్రిల్ 26

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం వాటర్ ట్యాంక్ సెంటర్(చౌరస్తా) నందు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును కోడి బ్రదర్స్ ప్రారంభించారు.అనంతరం చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర గ్రామాల నుండి చండూరు పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గాంధీజీ ఫౌండేషన్ ప్రతినెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు,సామాజిక అవసరాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని తెలిపారు. ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులకు, ప్రయాణికులకు చల్లని సురక్షితమైన నీటిని అందించడం మాకు ఆనందంగా ఉందని అన్నారు.మల్లేష్, పందుల సత్యం,బోడ వెంకటేశం,గజ్జల కృష్ణారెడ్డి,వెంకన్న,సంగెపు శ్రీనివాసులు, సరికొండ వెంకన్న,బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
27 సోమవారం, ఏప్రిల్ 2026
9
www.prajaveekshanam.in

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపు

**(ప్రజా వీక్షణం) మోటకొండూరు మండలం ఏప్రిల్ 26:**

మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వారోత్సవాలను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సీఐటీయూ ముట్టకొండూరు మండల ముఖ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 18 గంటల పని విధానానికి వెట్టి చాకిరికి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడి 8 గంటల పని విధానాన్ని సాధించిన రోజు మేడే. కార్మికుల హక్కులు సాధించిన చారిత్రక దినం ఇది. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు పట్టణాల్లో మేడే సందర్భంగా భారీ ర్యాలీలు సభలు నిర్వహించాల అని కోరారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు:**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆయన విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేదని, సంఘటితంగా ఉండే హక్కు లేదని అంటూ కొత్త కార్మిక చట్టాలతో చెడు మార్పులు తీసుకొస్తున్నారని ఆరోపించారు. వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా అకౌంట్‌లో డబ్బులు వేస్తామని చెప్పి మాట తప్పిందని ఆయన మండిపడ్డారు. 51 జీవోను



సవరించి కనీస వేతనం పెంచాలని, 2011 జనాభా లెక్కల ఆధారంగా 500 జనాభాకు ఒక కార్మికుడిని నియమించారని 16 ఏళ్లలో జనాభా పెరిగినందున 2026 జనాభా లెక్కల ప్రకారం గ్రామ పంచాయతీల్లో కొత్త కార్మికులను నియమించాలని సూచించారు. కార్మికులందరికీ కనీస వేతనం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి మంగళపల్లి చంద్రకళ బొట్ల మైసయ్య, బుట్ట లక్ష్మీనరసింహ, కొంపెల్లి ఎల్లమ్మ, మామిడికాయల సోమమ్మ, దురుసుగాని పెల్లి లక్ష్మీనరసింహ, బోలికొండ సత్తయ్య, వెంకటయ్య, దయాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

**(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈవేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ.. నుండి తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ లో చేరిక

**(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**

రాజన్న సిరిసిల్ల బీ వై నగర్. కు చెందిన. పద్మశాలి. యువ నాయకుడు. గుంటుక సంపత్. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క కొత్తగా పెట్టిన పార్టీ.. తెలంగాణ రాష్ట్ర సేన.. పార్టీ లో చేరడం జరిగింది.. ఒక కొత్త రాజకీయ శక్తిగా మన ముందుకు వచ్చిన కల్వకుంట్ల కవితక్క కి శుభాకాంక్షలు తెలిపారు పంచ జన్యం అయిదు పథకాలు తెలిపారు. ఉచిత విద్య. ఉచిత వైయద్యం. రైతు లకు ఉచిత కరంటు యువకులకు. లక్ష యుద్యోగాలు. సామాజిక తెలంగాణ బహుజనవధాం తో తెలంగానా రాష్ట్ర సేన ముందుకు పోతుందని కవితమ్మ తెలిపారు.. గుంటుక సంపత్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిరిసిల్ల. లో పార్టీ నీ బలోపేతం చేస్తా పార్టీ కమిటీలు కూడా వేస్తామని అయన అన్నారు.. నా నియామకానికి సహకారంచిన.. రాష్ట్ర. నాయకులు..ఎల్. రూప్ సింగ్, ఎత్తరీ,మారయ్య, దునగుంట్ల నరేష్,ధన్యవాదములు. తెలియ జేశారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

## హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 26**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ని సన్మానించిన మహమ్మద్ పసివుద్దిన్

## తెలంగాణ కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ గా నియమితులైన ఇర్ఫాన్ అలీ

**శంషాబాద్. ఏప్రిల్ 26. (ప్రజా వీక్షణం)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ గాని నియమితులైన మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫసియుద్దీన్ ఘనంగా సన్మానించారు. పిసిసి మైనార్టీ విభాగం చైర్మన్ గా ఇటీవల ఆయనను నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు . దీనితో మొహమ్మద్ పసియుద్దిన్ ఆదివారం మహమ్మద్ ఇర్ఫాన్ అలీని గాంధీభవన్ లో ఘనంగా సన్మానించారు. శాలువా పూలమాలతో సన్మానించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి చేస్తున్న కృషిలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రి చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పథకాలు అర్హులైన వారందరికీ అందే విధంగా చొరవ తీసుకుంటామని మొహమ్మద్ పసియుద్దిన్ తెలిపారు.



# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న జిల్లా కలెక్టర్

**(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**




జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జన గణన 2027 లో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) ప్రక్రియను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ష్ట్రీజూం://సే .సెనసస్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తి భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు సర్వే కోసం వచ్చే వారికి 34 ప్రశ్నలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. స్వీయ గణన లో భాగంగా ప్రజలు ఇచ్చే సమాచారంతో ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు.

# బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్ లో చేరిన గాజుల రాహుల్

## కార్తీక్ రెడ్డి సమక్షంలో ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక

**శంషాబాద్. ఏప్రిల్ 26. (ప్రజా వీక్షణం)**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గాజుల రాహుల్ ఆదివార రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్‌కు గాజుల రాహుల్ తోపాటు గండిగూడకు చెందిన అడ్వకేట్ మందడి జయకృష్ణ గౌడ్ శంషాబాద్ బి ఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కార్తీక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ గతంలో బీఆర్ఎస్‌లో చురుకైన పాత్ర పోషించినప్పటికీ భారతీయ జనతా పార్టీలో చేరారు. తెలంగాణపై ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలు నచ్చక తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి, కొలను ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. రాజేంద్రనగర్ లో కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం రాష్ట్రంలో కేసీఆర్ను మళ్ళీ సీఎం గా చూడడం కోసం పార్టీలో చేతున్నట్లు వారు ప్రకటించారు.



# వాసవి మాత అమ్మవారి ఆశీస్సుల తో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి!

## - అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**సుల్తానాబాద్ ఏప్రిల్-26 (ప్రజా వీక్షణం)**

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల శ్రీ వాసవి మాత దేవాలయంలో ఆదివారం జరిగిన వాసవి మాత జయంతి,వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న విజయ రమణారావు కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆర్యవైశ్యుల కు అండగా ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు విజయ రమణారావు ను ఘనంగా సన్మానించారు.అనంతరం అర్చకులు చంద్రశేఖర్ శర్మ , వల్లకొండ మఠం మహేష్ ఆధ్వర్యంలో పలువురు అర్చకులు అమ్మవారికి అభిషేకం , హోమాలు, కుంకుమ పూజలు , పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా అంగరంగ వైభవంగా జరిగాయి.





ప్రజావీక్షణం
దినపత్రిక

# తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా పమ్మి అనిత

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26



ఖమ్మం : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఖమ్మం జిల్లా నుండి పమ్మి అనిత నియామకం. ఈ సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మహిళా సమస్యలపై దృష్టి సారిస్తూ మున్ముందు జరగబోయే స్థానిక మరియు మహిళల పట్ల తన వంతు కృషిని బలోపేతం చేస్తానని తెలియజేయడం జరిగింది .

# భారీ ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26

ఖమ్మం నగరంలోని 43వ డివిజన్‌లో యూత్ నాయకులు సంతోష్, దినేష్, దిలీప్‌ల ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో భారీ ఎత్తున ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి ప్రసాద్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో హెల్త్ చెకప్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ఇంత పెద్ద స్థాయిలో హెల్త్ క్యాంపు నిర్వహించి స్థానిక ప్రజలకు ఉచిత పరీక్షలు మరియు మందులు అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఖమ్మం నగరంలో సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా హైదరాబాద్ వరకు వెళ్లకుండా పేద ప్రజలకు అన్ని విధాలుగా వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి హెల్త్ క్యాంపులు ఖమ్మం నగరంలోని పేద ప్రజలు నివసించే అన్ని డివిజన్లలో కూడా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ని సేవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ బుర్రి వినయ్, ఖమ్మం నగర యూత్ నాయకుడు మాటేటి కిరణ్, స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు పిడతల రామ్మూర్తి, మోబీన్, కోడి వీరబాబు, పోలే పొంగు వెంకట్ మరియు డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి ఘనంగా సమానత్వం, సేవా భావంపై కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ పిలుపు

పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)

ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు. ఆదివారం యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఘనంగా సాగి, భక్తి, గౌరవ వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమానత్వం, సేవా భావం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడానికి ఈ విలువలు ఎంతో అవసరమని అన్నారు.ప్రత్యేకంగా యువత వాసవి మాత స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని, బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. మహానీయుల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆలోచనలు కొత్త తరాలకు చేరి, సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తాయని తెలిపారు.ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా వారి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోందని, ఈ కార్యక్రమాలు సామాజిక చైతన్యానికి దోహదం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు, భక్తులు పాల్గొని వాసవి మాతకు నివాళులర్పించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయబడినది.



# అన్నదాతల ఆక్రందన.. ధాన్యం కొనరా? మమ్మల్ని ఆదుకోరా

(ప్రజా వీక్షణం) ఏప్రిల్ 26, పినపాక ప్రతినిధి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక:రైతే రాజు అని నినాదాలు వినడానికే బాగున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే మనసు ద్రవిస్తోంది. ఆరుగాలం కష్టపడి, ఎండనక వాననక చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు రోడ్డున పడ్డారు. పినపాక నియోజకవర్గంలోని మార్కెట్ యార్డులో గత నెల రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నెల రోజులుగా పడిగాపులు. నిరీక్షణే ఫలం కోత కోసి, నూర్పిడి చేసి, ఆశలతో ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకువస్తే. అక్కడ అధికారుల ఉదాసీనత రైతులకు శాపంగా మారింది. నెల రోజులుగా మార్కెట్ యార్డులోనే వంటావార్పు చేసుకుంటూ, ధాన్యం కుప్పలపైనే నిద్రిస్తూ రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఆకాశం మేఘావృతమైతే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, అకాల వర్షం వస్తే ఉన్న పంట కాస్తా నీటిపాలవుతుందని వారు కన్నీరుమున్నీరవుతున్నారు అధికారుల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపం!పిఏసిఎస్ (గ్రూజా) అధికారులు, అగ్రికల్చర్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడమే ఈ జాప్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది ఒకరు మరొకరిపై నెపం నెట్టేస్తున్నారే తప్ప, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంలో చొరవ చూపడం లేదు. మిల్లర్ల కొర్రీలు ఒకవైపు, బస్తాల కొరత మరోవైపు రైతును నలిపేస్తున్నాయి. పెట్టుబడి భారమై వడ్డీలు కొంప ముంచుతున్నాయ్ పంట సాగు కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి ధాన్యం అమ్ముకుంటే గానీ ఆ అప్పులు తీరవు, తదుపరి పంటకు పెట్టుబడి రాదు ఈ దుస్థితిలో రైతులు ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు మా పంటను మేమే అమ్ముకోవడానికి ఇన్ని తిప్పలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి రైతుల విన్నపం ఇదే వెంటనే పినపాక నియోజకవర్గంలోని మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి పిఏసిఎస్ మరియు అగ్రికల్చర్ అధికారులు వెంటనే సమన్వయం చేసుకొని కొనుగోళ్లను వేగవంతం చేయాలి. తూకాల్లో తేడాలు రాకుండా, మిల్లర్ల వేధింపులు లేకుండా చూడాలి వర్షం ముప్పు పొంచి ఉన్నందున యుద్ధప్రతిపాదికన ధాన్యం తరలించాలిఅన్నం పెట్టే అన్నదాతను కంటతడి పెట్టించడం ఏ ప్రభుత్వానికైనా మంచిది కాదు. పినపాక రైతుల ఆవేదనను ప్రభుత్వం ఇప్పటికైనా ఆలకించి, తక్షణమే స్పందించాలి. వారి ధాన్యాన్ని కొనుగోలు చేసి, కష్టానికి తగిన ప్రతిఫలాన్ని అందించి అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది నిర్లక్ష్యం వీడండి రైతన్నను కాపాడండి.

# స్వర్ణగిరిలో వాసవి జయంతి సందర్భంగా శ్రీ వాసవి మాత హోమ వైభవం

అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం.

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.







(ప్రజా వీక్షణం) యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 26

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆదివారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. భూలోక వైకుంఠంగా ప్రసిద్ధి చెందిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో,వాసవి జయంతి సందర్భంగా శ్రీ వాసవి మాత సన్నిధిలో పవిత్ర హోమం నిర్వహించబడింది.వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ఆగమ విధానాల ప్రకారం హోమం నిర్వహించి, శాంతి,ఐశ్వర్యం కలగాలని సంకల్పించారు. భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం హారతి ఇచ్చి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులుసాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# జనగణన - 2027 స్వీయ గణనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదిర్ పాషా

(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26

భారత దేశ ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన2027 స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) కార్యక్రమంలో భాగంగా గౌరవ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, ఆర్‌డిఓ వెంకటేశ్వర్లు, ఎస్పీ మహేష్ బి. గీతే తమ వివరాలను స్వయంగా జనగణనకు సంబంధించిన ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ, జనగణన2027 కోసం డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.




# పేద, మధ్యతరగతి ప్రజల కలల సాకరం ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం

(ప్రజా వీక్షణం) బ్యూరో కోరుట్ల రూరల్ న్యూస్ (ఏప్రిల్ 26):

కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మంద రంజిత్ కుటుంబ సభ్యులకు జువ్వాడి కృష్ణారావు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకరం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
SPORTS/ BUSINESS
27 సోమవారం, ఏప్రిల్ 2026
www.prajaveekshanam.in

# ఐపీఎల్ 2026: సొంతగడ్డపై టాస్ నెగ్గిన లక్నో..
## కోల్‌కతాకు మొదట బ్యాటింగ్

ఐపీఎల్ 2026లో నేడు కేకేఆర్ వర్సెస్ లక్నో మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ తాము కూడా బ్యాటింగ్ చేయాలనుకున్నామని తెలిపిన రహానే లక్నో జట్టులో ఒక మార్పు.. కోల్‌కతాలో ఎలాంటి మార్పులు లేవు లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా మ్యాచ్ లక్నోలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో కోల్‌కతా నైట్ రైడర్స్ మొదట బ్యాటింగ్ చేయనుంది.టాస్ గెలిచిన అనంతరం లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, "మేం మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి, మా బ్యాటింగ్ విభాగం సరైన సమాధానాలు కనుగొనాలని భావిస్తున్నాం. ఈ సీజన్‌లో పుంజుకోగలమన్న నమ్మకం మాకుంది" అని అన్నారు. జట్టులో ఒక మార్పు చేసినట్లు, సిద్ధార్థ్ స్థానంలో జార్జ్ లిండే ఆడుతున్నట్లు పంత్ వెల్లడించాడు.కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ, "మేము కూడా మొదట బ్యాటింగ్ చేయాలనే అనుకున్నాం. మా బ్యాటింగ్ యూనిట్‌కు స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం. అయితే పరిస్థితులకు త్వరగా అలవాటుపడి కీలక సమయాల్లో రాణించడం ముఖ్యం" అని తెలిపాడు. తమ జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదని, అదే జట్టుతో బరిలోకి దిగుతున్నామని స్పష్టం చేశాడు.కోల్‌కతా నైట్ రైడర్స్: అజింక్య రహానే (కెప్టెన్), టిమ్ సీఫెర్ట్ (వికెట్ కీపర్), కామెరాన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ, రోవ్‌మన్ పావెల్, రింకూ సింగ్, సునీల్ నరైన్, రమణ్ దీప్ సింగ్, అనుకుల్ రాయ్, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి.ఇంపాక్ట్ సబ్స్: మనీష్ పాండే, ఫిన్ అలెన్, తేజస్వి సింగ్, నవదీప్ సైనీ, వరుణ్ చక్రవర్తి.లక్నో సూపర్ జెయింట్స్: ఐడెన్ మార్క్‌రమ్, మిచెల్ మార్ష్, రిషభ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), నికోలస్ పూరన్, ఆయుష్ బదోని, ముకుల్ చౌదరి, జార్జ్ లిండే, మహమ్మద్ షమీ, ప్రిన్స్ యాదవ్, దిగ్వేష్ సింగ్ రాఠీ, మొహ్‌సిన్ ఖాన్.ఇంపాక్ట్ సబ్స్: హిమ్మత్ సింగ్, అక్షత్ రఘువంశీ, అబ్దుల్ సమద్, అవేశ్ ఖాన్, మణిమారన్ సిద్ధార్థ్.





# వైభవ్ సూర్యవంశీ గాయం తీవ్రమైందా?..
## క్లారిటీ ఇచ్చిన విక్రమ్ రాథోడ్

వైభవ్ గాయంపై ఆందోళన అవసరం లేదని స్పష్టీకరణతొడ కండరాల గాయం తీవ్రమైనది కాదన్న ఆర్ఆర్ అసిస్టెంట్ కోచ్ ప్రస్తుతం వైభవ్ బాగానే ఉన్నాడని వెల్లడిఅతను చాలా ప్రత్యేకమైన ఆటగాడంటూ కితాబు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఆ జట్టు అసిస్టెంట్ కోచ్ విక్రమ్ రాథోడ్ "చాలా ప్రత్యేకమైన ఆటగాడు" అని ప్రశంసించాడు. శనివారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అనంతరం, వైభవ్‌కు అయిన గాయంపై వస్తున్న ఆందోళనలను రాథోడ్ తోసిపుచ్చాడు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైభవ్ బాగానే ఉన్నాడని స్పష్టం చేశాడు.మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో విక్రమ్ రాథోడ్ మాట్లాడాడు. "వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రతిభ ఉన్న ఆటగాడు. జట్టు యాజమాన్యం అతనిపై పూర్తి నమ్మకంతో ఉంది. అతని నైపుణ్యాలను మేం ఇప్పటికే గుర్తించాం" అని తెలిపాడు. ఇంత చిన్న వయసులో ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై ఆడటం మామూలు విషయం కాదని, అతనిలో అద్భుతమైన భవిష్యత్తు ఉందని కొనియాడాడు.మ్యాచ్ సందర్భంగా వైభవ్‌కు గాయం కావడంతో, అది తొడ కండరాల సమస్య అయి ఉండవచ్చని తొలుత ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీనిపై రాథోడ్ స్పందిస్తూ.. "ప్రాథమికంగా చూస్తే గాయం తీవ్రమైనదిగా కనిపించడం లేదు. అతనికి అవసరమైన చికిత్స అందించాం. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగానే ఉంది. రాబోయే ఒకటి, రెండు రోజుల్లో వైద్య పరీక్షల అనంతరం గాయంపై పూర్తి స్పష్టత వస్తుంది" అని వివరించాడు. ఈ అప్‌డేట్‌తో రాజస్థాన్ రాయల్స్ అభిమానులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ, అత్యంత పిన్న వయసు ఆటగాడిగా నిలిచాడు. బీహార్‌కు చెందిన ఈ యువ బ్యాటర్, తన ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇలాంటి కీలక సమయంలో అతనికి గాయం కావడం జట్టుపై ప్రభావం చూపుతుందని భావించినప్పటికీ, కోచ్ ప్రకటనతో ఆ అనుమానాలకు తెరపడింది. సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ ఓటమి పాలైనప్పటికీ, వైభవ్ ఆరోగ్యం గురించిన సానుకూల వార్త జట్టుకు కొంత ఉపశమనం కలిగించింది. అతని గాయంపై పూర్తి నివేదిక వచ్చాక, రాబోయే మ్యాచ్‌లకు లభ్యతపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.



# అదరగొట్టిన సాయి సుదర్శన్.. సీఎస్కేపై ఈజీగా గెలిచిన గుజరాత్

చెన్నై సూపర్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ ఘన విజయంవిధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగిన సాయి సుదర్శన్ (46 బంతుల్లో 87)కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (74లి) ఒంటరి పోరాటం వృథామూడు వికెట్లతో చెన్నై పతనాన్ని శాసించిన కగిసో రబాడ16.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసిన గుజరాత్ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఖూా) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ అద్భుత విజయం సాధించింది. చెపాక్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో చెన్నైని చిత్తు చేసింది. సాయి సుదర్శన్ (87) దూకుడుగా ఆడడంతో 159 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 16.4 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (33) తొలి వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం అందించి గట్టి పునాది వేశారు. గిల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్ అసలు సిసలైన విధ్వంసం సృష్టించాడు. కేవలం 46 బంతుల్లో 4 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 87 పరుగులు చేసి చెన్నై బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. విజయం అంచున సుదర్శన్ ఔటవ్వగా, జోస్ బట్లర్ (39లి) మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఇంకా 20 బంతులు మిగిలి ఉండగానే గుజరాత్ ఘన విజయాన్ని అందుకుంది.అంతకుముందు, టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్, చెన్నై బ్యాటర్లను ఆది నుంచే కట్టడి చేసింది. కగిసో రబాడ (3/25) తన పదునైన బౌలింగ్‌తో చెన్నై టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. సంజూ శాంసన్ (11), ఉర్విల్ పటేల్ (4), సర్ఫరాజ్ ఖాన్ (0) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (60 బంతుల్లో 74లి; 6 ఫోర్లు, 4 సిక్సర్లు) మాత్రం చివరి వరకు నిలిచాడు. అతనికి శివమ్ దూబే (22) కాస్త సహకారం అందించడంతో చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేయగలిగింది.



# కెప్టెన్ చలవతో ఓ మోస్తరు స్కోరు చేసిన సీఎస్కే

గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో తడబడిన చెన్నై సూపర్ కింగ్స్కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుత అర్ధశతకంతో ఆదుకున్న వైనంఒకవైపు వికెట్లు పడుతున్నా ఒంటరి పోరాటం చేసిన గైక్వాడ్నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసిన సీఎస్కేగుజరాత్ బౌలర్లలో మూడు వికెట్లతో రాణించిన కగిసో రబాడాఐపీఎల్ 2026లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఓ మోస్తరు స్కోరు సాధించింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (74 నాటౌట్; 60 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఒంటరి పోరాటం చేయడంతో, సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. ఇతర బ్యాటర్లు విఫలమైన చోట, గైక్వాడ్ బాధ్యతాయుతమైన ఆటతీరుతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు.చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో టాస్ గెలిచిన గుజరాత్ బౌలింగ్ ఎంచుకుంది. ఆ నిర్ణయానికి తగ్గట్లే గుజరాత్ బౌలర్లు చెలరేగారు. చెన్నై ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబడింది. సంజూ శాంసన్ (11), ఉర్విల్ పటేల్ (4), సర్ఫరాజ్ ఖాన్ (0), డివాల్డ్ బ్రెవిస్ (2) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. దీంతో సీఎస్కే 37 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.ఈ క్లిష్ట సమయంలో క్రీజులో నిలబడ్డ కెప్టెన్ గైక్వాడ్, శివమ్ దూబే (22)తో కలిసి ఐదో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. దూబే ఔటయ్యాక, కార్తీక్ శర్మ (15), జేమీ ఓవర్టన్ (18) చివర్లో వేగంగా ఆడటంతో స్కోరు బోర్డు ముందుకు కదిలింది. గైక్వాడ్ ఒకవైపు వికెట్లు పడుతున్నా సంయమనంతో ఆడుతూ చివరి వరకు నాటౌట్‌గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 3 వికెట్లతో రాణించగా, అర్షద్ ఖాన్ 2, మహ్మద్ సిరాజ్, మానవ్ సుతార్ తలో వికెట్ పడగొట్టారు.



# ఐపీఎల్ 2026: టాస్ గెలిచిన గుజరాత్..
## చెన్నై జట్టులో కీలక మార్పు

చెన్నైతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్చెపాక్ వేదికగా మ్యాచ్సీఎస్‌కే తుది జట్టులో మార్పు.. జట్టులోకి వచ్చిన ఉర్విల్ పటేల్ఇప్పటివరకు రెండు జట్లు చెరో 7 మ్యాచ్‌లు ఆడి 3 విజయాలు సాధించిన వైనంవరుస ఓటములతో ఒత్తిడిలో గుజరాత్.. భారీ విజయంతో జోరు మీదున్న చెన్నైఐపీఎల్ లో నేడు డబుల్ హెడర్ లో భాగంగా తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన గుజరాత్ బౌలింగ్ ఎంచుకుంది. ఆతిథ్య చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టును మొదట బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టోర్నమెంట్‌లో సగం మ్యాచ్‌లు ముగిసిన దశలో, ఇరు జట్లు చెరో ఏడు మ్యాచ్‌లు ఆడి మూడు విజయాలు, నాలుగు ఓటములతో సమానంగా నిలిచాయి. దీంతో ప్లేఆఫ్స్ రేసులో ముందుకు సాగాలంటే ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది.ముంబై ఇండియన్స్‌పై సంజూ శాంసన్ (101లి) అజేయ శతకం, అకీల్ హోసేన్ నాలుగు వికెట్ల ప్రదర్శనతో సాధించిన భారీ విజయంతో చెన్నై ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. సొంత మైదానమైన చెపాక్‌లో ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింట గెలిచి మంచి రికార్డుతో ఉంది. మరోవైపు, ముంబై, ఆర్‌సీబీల చేతిలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయి గుజరాత్ ఒత్తిడిలో ఉంది. బౌలింగ్ బలంగా ఉన్నా, మిడిల్ ఆర్డర్ వైఫల్యం ఆ జట్టును వేధిస్తోంది.టాస్ గెలిచిన అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "మేం బౌలింగ్ చేస్తాం. వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. అందుకే లక్ష్యాన్ని ఛేదించడం మంచిదని భావిస్తున్నాం. మా బౌలర్లు కీలక ఓవర్లలో పరుగులు నియంత్రించడంపై దృష్టి పెట్టాలి" అని చెప్పాడు. సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్పందిస్తూ.. "పిచ్ కాస్త పొడిగా ఉంది. మొదట బ్యాటింగ్ చేసి మంచి స్కోరు సాధించి దాన్ని కాపాడుకుంటాం. గత మ్యాచ్ గెలుపు మాలో ఆత్మవిశ్వాసం నింపింది. జట్టులో ఒక మార్పు చేశాం. ఉర్విల్ పటేల్ తుది జట్టులోకి వచ్చాడు" అని తెలిపాడు.చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే, కార్తీక్ శర్మ, జేమీ ఓవర్టన్, అకీల్ హోసేన్, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, గురుజప్నీత్ సింగ్.గుజరాత్ టైటాన్స్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), షారుఖ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, జాసన్ హోల్డర్, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబాడ, మహమ్మద్ సిరాజ్, మానవ్ సుతార్.

ప్రజావీక్షణం
దినపత్రిక

# మొట్లపల్లిలో ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు

## సర్పంచ్ తుల మనోహర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవానికి ప్రతీకగా సర్పంచ్ తుల మనోహర్ రావు ముగ్గులు పోశారు. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సర్పంచ్ తుల మనోహర్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం గ్రామస్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి లబ్ధిదారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధికారుల సూచనల మేరకు ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి సురక్షిత నివాసం కల్పించాలనే లక్ష్యంతో తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావుకు సర్పంచ్ తుల మనోహర్ రావుతో పాటు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగేందుకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెజ్జాల సంపత్, గాదర్ల శారద, మొండయ్య, పోగుల రమేష్, బెజ్జాల మానస, రవి, నాయకులు గాదర్ల రాజ్ కుమార్, బుర్ర రవి, రామచంద్రం, పీక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్స్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే!!

**(ప్రజా వీక్షణం) వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి విద్యార్థులను శాలువతో సత్కరించి అభినందించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్కాలర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సర బైపీసీ లో బి.మహాలక్ష్మి, ఆలీషా జి, సుస్మిత, భార్గవి, ఎంపీసీ లో కే.నర్మదా, కే.శిరీష, కే. లలిత, ప్రథమ సంవత్సరం బైపీసీలో డి పల్లవి, అప్సిన్ , బి అక్షయ లక్ష్మి, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ. బన్నీ రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులను మరియు వీరిని ప్రోత్సహించిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్ , కౌన్సిలర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పెబ్బేరు పట్టణంలో అట్టహాసంగా వాసవి మాత జయంతి వేడుకలు

**పెబ్బేరు ఏప్రిల్26 (ప్రజా వీక్షణం)**

పెబ్బేరు : ఆర్యవైశ్యుల ఇలవేల్పు, ఆరాధ్య కుల దేవత అయిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు పెబ్బేరు పట్టణంలోని వాసవిమాత ఆలయంలో అట్టహాసంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారికి పంచామృ తాభిషేకాలునిర్వహించి విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, పెద్దలు, యువతీ యువకులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మహిళలు అమ్మవారిని విశేషంగా అలంకరించారు. వాసవిమాత పారాయణం చేసి మంగళహారతి ఇచ్చారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కనకాంబరం పూలతో అమ్మవారికి కుంకుమాచర్చన నిర్వహించారు. పల్లకీసేవ, మంగళహారతి నీరాజనంతో ఆలయ ప్రాంగణం అంతా వాసవి కనయక పరమేశ్వరి నామస్మరణతో మారుమ్రోగింది.



# హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం - భజన కార్యక్రమం

**శంకరపట్నం, ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం మరియు భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమై, అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం సామూహికంగా నిర్వహించారు. భక్తులు ఏకస్వరంతో హనుమాన్ చాలీసా పారాయణం చేయడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. తర్వాత భజన మండళ్లు భక్తిగీతాలను ఆలపిస్తూ భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హనుమాన్ స్వామివారి కృపతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# పలు వివాహాది శుభకార్యాలకు హాజరైనా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి!!

**(ప్రజా వీక్షణం) వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే పీఆర్ఓ గోపాల్ అన్న కుమారుడి వివాహానికి హాజరు. వనపర్తి పట్టణం గాంధీనగర్ చెందిన గంధం పృధ్వీరాజ్, కీర్తన వివాహానికి హాజరయ్యారు. నాగవరం చెందిన దయాకర్ జాహ్నవి వివాహానికి హాజరు. అంకూర్ విష్ణువర్ధన్ రెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమానికి హాజరు. చిట్యాల గ్రామానికి చెందిన భాను ప్రకాష్ వివాహానికి హాజరు. దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ అంజలి వివాహానికి హాజరు. తిప్పాయపల్లి గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఏప్రిల్-26 (ప్రజా వీక్షణం)**

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీ"శే"లు అల్లాడి అరవిందరావు స్మారకార్థం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఎస్ పి ఎల్ క్రికెట్ పోటీలు గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వేసవి సమయంలో యువత పెడదోవ పట్టవద్దనే సంకల్పంతో యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,కౌన్సిలర్ లు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, ఈర్ల స్వరూప శేఖర్ గాజుల రాజమల్లయ్య చింతల రాజు గాదాసు మంజుల రవీందర్. ఉట్ల వరప్రసాద్, గరిగె శోభారాణి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లాఅధ్యక్షులు,తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు అమిరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు దుగ్యాల సంతోష్ రావు,జిల్లా నిర్వాహకులు దేశెట్టి సంజీవ్, క్రాంతి, వేముల అనిల్, సతీష్, అమిరి శెట్టి తిరుపతి, లతో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..






# శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి!!

**(ప్రజా వీక్షణం) వనపర్తి జిల్లా ప్రతినిధి**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార పండుగగా ప్రకటించిన సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి హాజరయ్యారు. అనంతరం వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వాసవి మాత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి మాత జయంతి వేడుక

**దండేపల్లి ఏప్రిల్ 26 (ప్రజా వీక్షణం)**

ఆర్యవైశ్యులకు అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన పండగ అయిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం మేదరిపేట గ్రామ అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మేదరిపేట శ్రీ భక్తంజనేయ స్వామి మందిరం నుండి డీజే చప్పులతో శోభయంత్రతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దండేపల్లి మండల అధ్యక్షులు యెలుగురి వేణు మరియు మండల వైశ్య సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్ గ్రామంలో గల శ్రీ బ్రహ్మారాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అహింస ,ఆత్మ అభిమానం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన అమ్మవారిని స్మరిస్తూ వైశ్యులు ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు కుంకుమార్చనలు కలశ పూజలు నిర్వహించారు. వాసవీ మాతను అధిపారాశక్తి స్వరూపంగా కొలిచారు. ఈ సందర్భంగా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘం నాయకులు మైలారపు సత్యనారాయణ మల్లికార్జున్ గోలి తిరుపతి గుండ ప్రభాకర్ రమేష్ నగేష్ సంతోష్ శ్రీనివాస్ సురేష్ లచ్చన్న గోవర్ధన్ శ్రీనివాస్ లక్ష్మణ్ శ్రవణ్ రాజన్న రమేష్ ప్రభాకర్ మహిళా నాయకులు కావ్య రమాదేవి మాధవి సుజాత రాజమణి సౌమ్య లత మరియు మండల వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు



# రంగాపురం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు ఏప్రిల్26 (ప్రజా వీక్షణం)**

పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. రంగాపురం గ్రామంలో మాల జానకమ్మ, తెలుగు కటికల శివమ్మ భర్త ఎల్లస్వామి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు వారు హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాపాలన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.

**లబ్ధిదారుల ఆనందం...**

ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు, నేడు సొంత ఇంటి యజమానులను చేసిన ప్రభుత్వానికి, సహకరించిన రంగాపురం కాంగ్రెస్ ముఖ్య నాయకులు బి.రాంచంద్రారెడ్డి గారికి కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com